

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | మంగళవారం 03 నవంబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 43 | పేజీలు : 04, వెల రూ.2

చంద్రబాబు వచ్చాక ఏపీని బీహార్‌లా మార్చేశారు



- ఏపీలో జంగిల్ రాజ్ పాలన నడుస్తోందని విడదల రజని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలపై దాడులు చేస్తోందని విమర్శ
- పోలీసుల అండతో టీడీపీ నేతలు బి-ఫారాలు చించేశారని ఆరోపణ

ఆంధ్రప్రదేశ్‌లో దాడులు, దౌర్జన్యాలు, అక్రమాలతో 'జంగిల్ రాజ్' పాలన కొనసాగుతోందని మిగతా 2లో

- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రకృతి విపత్తులకు అనుగుణంగా పంటల బీమా జరగాలి: సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ స్థానాలనూ కైవసం చేసుకోవాలని లక్ష్య నిర్దేశం
- కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచన
- పట్టణ స్థానిక ఎన్నికల కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం
- తుఫాన్ల సమయంలోనూ ఎన్నికలు, పాలనపై ఏకకాలంలో దృష్టి సారించామన్న సీఎం
- పోలీసు శాఖకు వన్నె తెచ్చిన వ్యక్తి బాలసుబ్రహ్మణ్యం సమర్థుడైన అధికారి: సీఎం చంద్రబాబు నివాళి
- విశ్రాంత ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం పార్థివదేహానికి నివాళులర్పించిన చంద్రబాబు
- క్యాన్సర్‌తో పోరాడుతూనే విధుల్లో కొనసాగారని గుర్తు చేసుకున్న ముఖ్యమంత్రి
- టెక్నాలజీతో పాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడిన సీఎం
- ఆయన మృతి పోలీసు శాఖకు తీరని లోటు అని వ్యాఖ్య

28 జిల్లాల జెడ్పీ స్థానాలు
కూటమికే దక్కాలి

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి



కూటమి పార్టీల ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. మిగతా 2లో

మురసు తుఫాన్‌పై అప్రమత్తతో వ్యవహరించాలి



- అధికారులకు పవన్ ఆదేశాలు
- 'మురసు' తుఫాన్ నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు.
- మురసు తుఫాన్ పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాలపై తుఫాన్ తీవ్ర ప్రభావం చూపనుందని తెలిపారు.

'మురసు' తుఫాన్ నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో మిగతా 2లో

వరుస ఓటములతో కాంగ్రెస్ పార్టీ నైరాశ్యంలో ఉంది

- హైదరాబాద్‌లో పాదయాత్రకు ముందు కాంగ్రెస్‌పై అమిత్ షా ఆసక్తికర పోస్ట్!
- అరాచక మార్గాల్లో అధికారం కోసం ప్రయత్నిస్తోందని ఆరోపణ
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు
- హైదరాబాద్ పాదయాత్రలో పాల్గొంటున్నట్లు ఎక్స్‌లో ప్రకటన



వరుస ఎన్నికల ఓటములతో కాంగ్రెస్ పార్టీ నైరాశ్యంలో కూరుకుపోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి రావడం సాధ్యం కాకపోవడంతో అరాచక మార్గాల ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవాలని మిగతా 2లో

ఢిల్లీలో షాపులను మూసేయించింది బీజేపీనే

- ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో బీజేపీనే ఆదివారం వ్యాపారుల చేత బలవంతంగా షాపులు మూయించిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు.
- బీజేపీ వల్లే స్థానిక వ్యాపారులు నష్టపోయారని చెప్పారు.



ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో బీజేపీనే ఆదివారం వ్యాపారుల చేత బలవంతంగా షాపులు మూయించిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. బీజేపీ వల్లే స్థానిక వ్యాపారులు నష్టపోయారని చెప్పారు. వాస్తవానికి ఇండియా కూటమి ర్యాలీకి తరలివచ్చే లక్షలాది మందిని మిగతా 2లో

వైసీపీలో తీవ్ర మనోవేదన అనుభవించా..
11న పార్టీని ప్రకటిస్తా



- ఏపీలో తమ పార్టీ మూడో ప్రత్యామ్నాయ పార్టీ అవుతుందన్న విజయసాయిరెడ్డి
- 11వ తేదీన పార్టీ ప్రకటనలో ఎవరినీ కించపరచాలనే ఉద్దేశం లేదని వ్యాఖ్య
- అన్ని వర్గాలకు అధికారం కట్టబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ

వైసీపీలో తాను తీవ్రమైన మనోవేదనకు గురైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయస్సు, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ పార్టీ అవతరించ బోతోందని ఆయన ప్రకటించారు. మిగతా 2లో

- అన్నీ బంద్.. రాజ్యమేలుతున్న 'రాబంద్'
- రామ్‌లీలా మైదాన్ నుంచే కాంగ్రెస్ శ్రేణుల సమరశంఖం
- ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ సర్కార్
- మోదీని నాలుగోసారి గద్దెనెక్కించడానికే ఓట్ల దోపిడీ
- ఈసీ స్వతంత్రతను కోల్పోయింది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాద్‌ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- భాగ్యనగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు.
- ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరగాల్సిందేనని తేల్చిచెప్పారు.
- ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.
- సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ (సోమవారం) మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా
తీర్చిదిద్దడమే లక్ష్యం

మోదీని గద్దె దించేందుకు వానర సైన్యం సిద్ధం



హైదరాబాద్‌ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భాగ్యనగరంలో ఎక్కడా చెత్త కనిపించ కూడదని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరగాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ (సోమవారం) మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాల తరలింపులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, గ్రీన్ ట్యాంకర్ల ద్వారా మిగతా 2లో

విదేశీ శక్తులతో కలిసి కాంగ్రెస్ కుట్రలు



- విదేశీ శక్తులతో కలిసి కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు.
- విదేశీ శక్తులు, విదేశీ ఆర్థిక సాయంతో పెట్టిన బొద్దింక పార్టీ వాళ్లతో, నేపాల్ బోరా వంటి అరాచక శక్తులతో కాంగ్రెస్ కలిసి కుట్రలు చేస్తోందన్నారు.

విదేశీ శక్తులతో కలిసి కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. విదేశీ శక్తులు, విదేశీ ఆర్థిక సాయంతో పెట్టిన బొద్దింక పార్టీ వాళ్లతో, మిగతా 2లో

ఎర్రన్నాయుడు ఆశయాలే నా మార్గం..
ప్రజాసేవే నా లక్ష్యం

నా రాజకీయ ఎదుగుదలకు పునాది వేసిన వ్యక్తి.

- కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 14వ వర్ధంతి సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు నివాళులర్పించారు.
- ఉత్తరాంధ్ర గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన ప్రజానాయకుడు ఎర్రన్నాయుడు అని కొనియాడారు.
- ఎన్టీఆర్ ఆశయాలకు అంకితమై.. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి జీవితాంతం కృషి చేసిన నాయకుడు ఎర్రన్న అని అన్నారు.



కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 14వ వర్ధంతి సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. ఉత్తరాంధ్ర గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన ప్రజానాయకుడు మిగతా 2లో

ముఖ్యమంత్రికి హాలిడే ఇద్దాం!



కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్, క్రాఫ్, కార్ఖానాలు అన్నింటికీ హాలిడేని ప్రకటించిన ముఖ్యమంత్రికి హాలిడే ఇద్దామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. యాసంగిలో పంటలు వేయొద్దంటూ రైతులను పెళ్ళ డిక్లరేషన్ అడిగి.. వారిని మరణ శాసనం రాసుకోండంటూ ఆదేశించిన రాక్షసుడు రేవంత్‌రెడ్డి అని విరుచుకుపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్, క్రాఫ్, కార్ఖానాలు అన్నింటికీ హాలిడేని ప్రకటించిన ముఖ్యమంత్రికి హాలిడే ఇద్దామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా 2లో

ఓటర్ల స్లిప్పులు లాక్కొని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, సైక్లింగ్‌కు పాల్పడ్డారు

ప్రభుత్వ తప్పిదాల వల్లే రాప్తాడు ఘోరం: వైఎస్ జగన్

- ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం: జగన్
- పులివెందులలో 70 బూత్‌లలో ఏజెంట్లను తరిమేశారని ఆరోపణ
- 4 బూత్‌లలో లీపోలింగ్ పెట్టడం కంటితుడుపు చర్య అని విమర్శ
- ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం



రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన మిగతా 2లో

వరుస ఓటములతో కాంగ్రెస్ పార్టీ నైరాశ్యంలో ఉంది

చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కుట్రపూరిత ప్రయత్నాల నుంచి దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు.హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'లోక్‌తంత్ర బచావో - అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం - అరాచకవాదాన్ని అంతం చేద్దాం) మహా పాదయాత్రలో తాను పాల్గొంటున్నట్లు అమిత్ షా వెల్లడించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.ఈ పాదయాత్రలో అమిత్ షాతో పాటు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, తెలంగాణ బీజేపీ నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొంటున్నారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. పాదయాత్ర ముగిసిన తర్వాత నిర్వహించనున్న బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ పార్టీపై ఆయన మరిన్ని విమర్శలు చేసే అవకాశం ఉండటంతో సభలో ఆయన ప్రసంగంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 1984 నవంబర్ 1న ఢిల్లీలో సిక్కు వ్యతిరేక అల్లర్లు జరిగాయని, అదే నవంబర్ 1న ఢిల్లీలో రాహుల్ గాంధీ చేసుకున్న 'బడా జల్సా'ను దేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని తేల్చిచెప్పారు. ప్రధానమంత్రి పదవి కావాలని అనుకుంటే జీవితాంతం 'మాక్ పార్లమెంట్'లోనే ఉండాలని రాహుల్‌కు సూచించారు. అమిత్ షా ఆదివారం చండీగఢ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు.

ఢిల్లీలో షాపులను మూసేయించింది బీజేపీనే

ఢిల్లీలో షాపింగ్ చేయవలిసిందిగా తాను పిలుపునిచ్చానని రాహుల్ అన్నారు. తద్వారా స్థానిక వ్యాపారులకు మేలు చేసినట్లు అవుతుందని భావించామన్నారు. కానీ, తాము ఆదివారం కన్నాట్ ప్లేస్‌కు వెళ్లే సరికి షాపులన్నీ మూసేసి ఉన్నాయని, బీజేపీ వాళ్లే షాపులు మూయించినట్లు అక్కడివారు చెప్పారని ఆయన తెలిపారు. ర్యాలీకి ముందు సోషల్ మీడియాలో పోస్టు చేసిన వీడియోలో రాహుల్ ఈ విషయాన్ని చెప్పారు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (జఙఇ) జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలితో పాటు ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన 'ఇండియా' కూటమి మెగా ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ (=ుష్ణబశ్రీ +ుఅనష్ణఱ) కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై నిప్పులు చెరిగారు. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశవ్యాప్తంగా దాదాపు 15 శాతం మంది ఓటర్లను (సుమారు 13.5 కోట్ల మందిని) ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా తొలగించారని ఆయన ఆరోపించారు. దీని అర్థం 2024 లోక్‌సభ ఎన్నికలు పూర్తిగా చట్టవిరుద్ధంగా, దొంగిలించిన ప్రజా తీర్పుతో (స్టిలెన్ ఎలక్షన్) జరిగాయని తేటతెల్లమవుతోందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇది తాను స్వయంగా చెబుతున్న మాట కాదని, ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాలే ఈ నిజాన్ని బయటపెడుతున్నాయని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలో ఎన్నో ఏళ్లుగా వ్యవస్థాగతంగా 'ఓట్ల చోరీ' దందా నిరాటంకంగా కొనసాగుతోందని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ భారీ స్థాయిలో ఓట్ల చోరీకి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్‌తో పాటు, ఓటర్ల జాబితాలలో ఏకపక్షంగా పేర్లను తొలగించడం, అనర్హుల పేర్లను దొంగచాటుగా చేర్చడం ద్వారానే అధికార పక్షం ఎన్నికల్లో గెలుపొందుతోందని ఆయన దుయ్యబట్టారు.

వైసీపీలో తీవ్ర మనోవేదన అనుభవించా..
11న పార్టీని ప్రకటిస్తా

ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీన కొత్త పార్టీ పేరును వెల్లడిస్తానని స్పష్టం చేశారు.టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు ఓవీ రమణ తన పార్టీలో చేరడం సంతోషంగా ఉందని విజయసాయి రెడ్డి తెలిపారు. తన కొత్త పార్టీలో ఓవీ రమణ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారని విజయసాయిరెడ్డి వెల్లడించారు. తామిద్దరం గతంలో టీటీడీ బోర్డులో కలిసి పనిచేశామని, ఆ అనుభవంతో పార్టీని ముందుకు తీసుకెళతామని అన్నారు. కాగా, ఓవీ రమణ టీడీపీకి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. తాను విజయసాయి పార్టీలో చేరుతున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే, రమణను విజయసాయి తన పార్టీలోకి స్వాగతించారు.ఇక, నవంబర్ 11వ తేదీ, 11 గంటల 11 నిమిషాలకు పార్టీని ప్రకటించడంపై వస్తున్న ట్రోల్స్‌పైనా విజయసాయి స్పందించారు. "పండితులు సూచించిన ముహూర్త బలం ప్రకారమే ఆ సమయాన్ని ఎంచుకున్నాం. ఎవరినీ కించపరచాలనే ఉద్దేశం లేదు. ఎవరో భుజాలు తడుముకుంటే నేను ఏమీ చేయలేను" అని ఆయన వివరణ ఇచ్చారు. తాను మెంటార్‌గా ఉంటూ అన్ని వర్గాల వారికి అధికారం కట్టబెట్టేలా పనిచేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదుగుతామని విజయసాయి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత అన్ని జిల్లాల నుంచి చేరికలు ఉంటాయని తెలిపారువైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో తాను తీవ్రమైన మనోవేదన అనుభవించానని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సు, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ పార్టీ అవతరించబోతున్నదని ఆయన ప్రకటించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 11న తన కొత్తపార్టీ పేరును వెల్లడిస్తానని స్పష్టంచేశారు. టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు ఓవీ రమణ తన పార్టీలో చేరడం సంతోషంగా ఉందని చెప్పారు.కొత్త పార్టీలో ఓవీ రమణ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారని విజయసాయిరెడ్డి వెల్లడించారు. తామిద్దరం గతంలో టీటీడీ బోర్డులో కలిసి పనిచేశామని, ఆ అనుభవంతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కాగా ఓవీ రమణ టీడీపీకి రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది. తాను విజయసాయి పార్టీలో చేరుతున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే రమణను విజయసాయి తన పార్టీలోకి స్వాగతించారు. ఇక నవంబర్ 11న 11 గంటల 11 నిమిషాలకు పార్టీని ప్రకటించడంపై వస్తున్న ట్రోల్స్‌పైనా విజయసాయి స్పందించారు.పండితులు సూచించిన ముహూర్త బలం ప్రకారమే ఆ సమయాన్ని ఎంచుకున్నామని చెప్పారు. ఎవరినీ కించపరచాలనే ఉద్దేశం లేదని, ఎవరో భుజాలు తడుముకుంటే తాను ఏమీ చేయలేనని చెప్పారు. తాను మెంటార్‌గా ఉంటూ అన్ని వర్గాల వారికి అధికారం కట్టబెట్టేలా పనిచేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదుగుతామని ధీమా వ్యక్తంచేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత అన్ని జిల్లాల నుంచి చేరికలు ఉంటాయన్నారు.

విదేశీ శక్తులతో కలిసి కాంగ్రెస్ కుట్రలు

నేహా బోరా వంటి అరాచక శక్తులతో కాంగ్రెస్ కలిసి కుట్రలు చేస్తోంద న్నారు. అరాచక శక్తుల కుట్రలను ప్రజలకు వివరించే దుకు బీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తున్నా మన్నారు. తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్‌లో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సర్ ప్రక్రియ సహేతుకమని స్వయంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని పేర్కొన్నారు.హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్రకు సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ల, మెదక్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి నలుగురు బీజేపీ ఎంపీలు జన సమీకరణ చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 5న కరీంనగర్‌లో నిర్వహించే మహాపాద యాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పాల్గొంటారని చెప్పారు. మహాపాదయాత్రకు 50 వేల మంది వచ్చేలా ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అధికారం ఖాయమని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీకి ఏ పార్టీతో పొత్తు అవసరం లేదని చెప్పారు. అమృత్ 2.0లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ జగిత్యాలలో పనులు ప్రారంభించలేదన్నారు. హైదరాబాద్‌లో సోమవారం తలపెట్టిన అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

చంద్రబాబు వచ్చాక ఏపీని బీహార్‌లా మార్చేశారు

వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అనేక అక్రమాలు చోటుచేసుకున్నారని ఆరోపించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై దాడులకు దిగిందని మండిపడ్డారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పూర్తిగా విధ్వంసమైందని, ఏపీని బీహార్ రాష్ట్రంలా మార్చేశారని ఆమె ధ్వజమెత్తారు. పోలీసుల అండదండలతోనే టీడీపీ మూకలు దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. నామినేషన్ కేంద్రాల్లో అధికారుల సమక్షంలోనే వైసీపీ అభ్యర్థుల బి-ఫారాలను చించేశారని... అధికారులు, పోలీసులు ఓటర్ల హక్కులను కాలరాశారని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో చంద్రబాబు ప్రభుత్వం పాల్పడుతున్న దాడులను ఎదుర్కొంటూనే, ప్రజల పక్షాన తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విడదల రజని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు దాడులను ఎదుర్కొంటూనే ప్రజల పక్షాన పోరాడుతున్నామని మాజీ మంత్రి విడదల రజిని స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఆమె మీడియాతో మాట్లాడారు. 'ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే దాడులు మొదలయ్యాయి. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజాస్వామ్యం విధ్వంసమైంది. చంద్రబాబు పాలనలో ఏపీ బిహార్ అయింది. పోలీసుల అండదండలతో టీడీపీ రౌడీలు దాడులు చేస్తున్నారు.అధికారుల ఎదుట,అధికారుల సాక్షిగా బి ఫారాలు చించేశారు. నామినేషన్లు విత్‌డ్రా చేయడానికి,చించడానికి రాత్రి వేళ ఆఫీసుల్లో పోలీసుల అండదండలతో టీడీపీ రౌడీలు దాడులు చేస్తున్నారు.ఓటర్ల హక్కులను అధికారులు,పోలీసులు చంపేశారు. స్టేట్ ఎలక్షన్ కాదు.. స్టేట్ క్యాప్చర్డ్ ఎలక్షన్. వైఎస్సార్‌సీపీ నేతల హౌస్ అరెస్టులు, టీడీపీ గూండాలకు పోలీసుల రక్షణ. బూతులు హైజాక్,రిగ్గింగ్,సైక్లింగ్.. దాడులు,దౌర్జన్యాలు, అక్రమాలతో ఏపీలో జంగిల్ రాజ్ పాలన కొనసాగుతోందని దుయ్యబట్టారు.

మురసు తుఫాన్‌పై అప్రమత్తతో వ్యవహరించాలి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. మురసు తుఫాన్ పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాలపై తుఫాన్ తీవ్ర ప్రభావం చూపనుందని తెలిపారు. అత్యంత భారీ వర్షాల హెచ్చరికలు ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని.. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.వాగులు, వంకల చెంత జన సంచారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ సూచించారు. తాగు నీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజలు.. ప్రభుత్వం నుంచి వచ్చే హెచ్చరికలు పాటిస్తూ, యంత్రాంగానికి సహకరించాలన్నారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

శుద్ధి చేసిన నీటి సరఫరాను విస్తరించాలని సూచించారు. నిర్మాణ పనులు, పార్కులు, గ్రీనరీ నిర్వహణ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధుల్లోనూ గ్రీన్ వాటర్ సరఫరాను పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.మరోవైపు, నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ కోసం అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనాలు నిలిచిపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పక్కా ప్రణాళికలతో ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

'యాసంగి పంట వేస్తే ఆ తప్పు నాది.. ప్రభుత్వానిది కాదంటూ రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. కేసీఆర్ పాలనలో రైతుల పరిస్థితి భ్రహ్మాండంగా ఉండేది. పుట్లకొద్దీ వడ్లు పండించారు. ఇప్పుడు దుక్కి దున్నొద్దు.. భూములను పడావు పెట్టుకోవాలని చెప్పే పరిస్థితి వచ్చింది. నీళ్లు బంద్.. పరిశ్రమలు బంద్.. కరెంట్ బంద్.. చివరకు వ్యవసాయం కూడా బంద్..రాజ్యమేలుతున్నది 'రాబంద్'..' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆయన ప్రసంగించారు. 'ఎల్ నినో ఉత్త ముచ్చట.. అది వేరేవాళ్లకు ఉండవచ్చు.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను వాడుకుంటే అసలు తెలంగాణలో కరువే ఉండదు.. కే అంటే కాలువలు.. సీ అంటే చెరువులు.. ఆర్ అంటే రిజర్వాయర్లు.. కాంగ్రెస్ అంటే కరువు, కన్నీళ్లు, వలసలు.. అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు. దీనికి రేవంత్‌రెడ్డిదే బాధ్యత..ఎనుకటి రోజులు తెస్తామని సీఎం గతంలో అన్నారు.. అన్నట్టే చేశారు.. కరువు రాక్షసిని మళ్లీ తీసుకొచ్చారు. చంద్రబాబు నాయుడు కుప్పంకు నీళు తీసుకుపోయాడు. పక్కనే ఉన్న పాలమూరుకు రేవంత్ నీళ్లు ఇవ్వలేకపోయాడు. తెలంగాణ కంటే రెండింతల వర్షపాతం లోటు ఉన్న ఏపీ, కర్ణాటకలో లేని కరువు తెలంగాణలో ఎందుకు వచ్చింది? రైతులు ఒక్క సంవత్సరం ధైర్యంగా ఉండాలి. రైతు గర్జన వరుస సభలను నిర్వహిస్తాం. కేసీఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారు. ఆయన నాయకత్వంలో ఆదుకుంటాం..' అని కేటీఆర్ తెలిపారు. 'ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. 21 లక్షల మంది రైతులకు రైతుబంధు అమలు చేయాలి. 36 వేల మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామన్న హామీ ఏమైంది? ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 108 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం. తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర సీఎంతో మాట్లాడేందుకు రేవంత్‌రెడ్డికి మూడేళ్లు పట్టింది. అయినా అది డ్రామానే. కాళేశ్వరం, పాలమూరు-- రంగారెడ్డి ప్రాజెక్టులను సక్రమంగా వినియోగించుకుని ఉంటే తెలంగాణలో ఒక ఎకరం కూడా ఎండిపోయే పరిస్థితి ఉండేది కాదు. నీళ్లిస్తే యూరియా ఇవ్వాలి, పంటలు పండితే కొనుగోలు చేయాలి, రైతులకు అండగా నిలవాలి.. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రాన్ని నడుపుతున్నది నల్లమల పిల్లి..' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 'రాష్ట్రంలో రైతుబంధు బంద్ అయ్యింది కానీ.. రాహుల్ బంధు మాత్రం బంద్ కాలేదు.. రైతులకు డబ్బులు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం.. ఢిల్లీకి మాత్రం డబ్బులు క్రమం తప్పకుండా పంపుతోంది. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారీ రేవంత్‌రెడ్డి కప్పం కట్టి వస్తున్నారు. కప్పం కట్టకపోతే ఆయన సీఎం పదవి రెన్యువల్ కాదు. బీజేపీ, కాంగ్రెస్ తోడుదొంగలు.. బదే భాయ్..ఫోటే భాయ్ కలిసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారు...' అని కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవలక్ష్మి, డాక్టర్ సంజయ్, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లాలోని తలమడుగు మండలంలో ఇటీవల మరణించిన రైతు కుటుంబాలను కేటీఆర్ పరామర్శించారు. బీఆర్ఎస్ తరపున ఆర్థిక సాయం అందజేశారు. నాడు రావణుడిని ఓడించేందుకు రాముడికి వానర సేన తోడ్పడినట్లు, నేడు మోదీని ఓడించేందుకు వానర సైన్యంలా తమ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమై ఢిల్లీకి చేరుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను, ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని విమర్శించారు.

28 జిల్లాల జెడ్పీ స్థానాలు కూటమికే దక్కాలి

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ప్రశాంతంగా జరుగు తోన్న ఎన్నికలను చెడగొట్టాలని పులివెందులలో ప్రయత్నించారని విమర్శించారు. హింస సృష్టించా లని కూటమి పార్టీలను కవ్వించినా... సంయమనం పాటించారన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమని సీఎం వెల్లడించారు. 28 జిల్లాల జెడ్పీ స్థానాలను కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని... ఆ మేరకు జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలన్నారు. అలాగే ప్రతి మండలంలోనూ కూటమి జెండాలు రెపరెపలాడాలని.. ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని... ప్రతి ఇంటికీ సంక్షేమం అందించామన్నారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు.కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని... కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని చంద్రబాబు సూచించారు. కేంద్ర - రాష్ట్రాలతో పాటు... స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ చర్చించుకుంటున్నామని తెలిపారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు.'మన ఓట్లు మనం వేయించుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఓ పక్క స్థానిక ఎన్నికల హడావుడి ఉండగానే.. ఆర్నబ్ తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాం. ఆర్నబ్ తుఫాన్‌లో పెద్ద ఎత్తున విద్యుత్ స్తంభాలు కూలిపోయి.. విద్యుత్ వ్యవస్థ ఇబ్బందుల్లో పడింది. విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించాం.. కూలిన స్తంభాలను తిరిగి ఏర్పాటు చేశాం. ఇప్పుడు మురసు తుఫాన్ ముప్పు పొంచి ఉంది. దీనిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు.

పంటల బీమాకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్‌లో 22, రబీలో 16 రకాల పంటలకు బీమా కల్పించినట్టు ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. ప్రకృతి విపత్తులు, వాతావరణానికి అనుగుణంగా పంటల బీమా జరగాలని సీఎం సూచించారు. వేరుశనగ, పత్తి, టమోట లాంటి వాణిజ్య పంటలకు బీమా చేసినట్టు బీమా కంపెనీల ప్రతినిధులు తెలియజేశారు.పంటల బీమాతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రైతులు ఎక్కడా ఇబ్బందులు ఎదుర్కోకుండా పంటల బీమా చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్ పంట పూర్తవుతున్న నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి జెండాలు రెపరెపలాడాలని, ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కూటమి పార్టీల ముఖ్యనేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలనూ కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యం నిర్దేశించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించామని గుర్తుచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.ఈ లక్ష్య సాధన కోసం కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ నిరంతరం చర్చించుకుంటున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మాత్రం పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. కూటమి ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పులివెందులలో హింస సృష్టించేందుకు కొందరు ప్రయత్నించినా కూటమి నేతలు సంయమనం పాటించారని అభినందించారు. త్వరలో జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబరు 5న జరగనుండగా, నవంబరు 7న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం హఠాన్మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎర్రన్నాయుడు ఆశయాలే నా మార్గం.. ప్రజాసేవే నా లక్ష్యం

ఎర్రన్నాయుడు అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలకు అంకితమై.. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి జీవితాంతం కృషి చేసిన నాయకుడు ఎర్రన్న అని అన్నారు. చంద్రబాబు నాయుడికి అత్యంత ఆప్తుడిగా, రాజకీయంగా క్లిష్ట పరిస్థితుల్లో పార్టీకి అండగా నిలిచిన ధీశాలి అని చెప్పుకొచ్చారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, నాలుగుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు విశేష సేవలందించారని గుర్తుచ

జిల్లామలేరియా అధికారి డాక్టర్ మనోజ్ ఆదేశాల ప్రకారం

హాస్టల్ విద్యార్థులకు దోమతెరలు పంపిణీ

యాడికి దరువు న్యూస్ ప్రతినిధి నవంబర్(3) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు దోమతెరలను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ గారి ఆదేశాలు ప్రకారము శ్రీనివాసపురం అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ ముష్కిన్ ఫుల్ లక్ వారి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పప్పూరు రోడ్ సచివాలయం నందుగల కేజీబీవీ మైనార్టీ కాలేజీ నందు స్కూల్ పిల్లలకు కేజీబీవీ ప్రిన్సిపల్ పద్మావతి మేడం ద్వారా దోమతెరలు పంపిణీ చేయడం జరిగినది ఈ దోమతెరలు తట్టుకోవడం వల్ల డెంగ్యూ మలేరియా చికెన్ గునియా ఫైలేరియా మొదలు జరాల రాకుండా అరికట్ట వచ్చిందని స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరిగింది స్కూల్ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుద్ధత గురించి డ్రై డే ఫ్రైడే గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో తాడిపత్రి



మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ప్రిన్సిపల్ పద్మావతి మేడం ఎం పి హెచ్ ఎ ఎఫ్ రమా మేల్ హెల్త్ అసిస్టెంట్ నబి రసూల్ స్కూల్ టీచర్లు ఆశా కార్యకర్త చంద్రకళ మొదలగు వారు పాల్గొన్నారు

కార్తీక మాస పూజా కార్యక్రమాలపై కార్యవర్గ కమిటీ సమావేశం

పామిడి, నవంబర్ 02, దరువు న్యూస్ : మండల కేంద్రమైన పామిడి పట్టణంలో పెన్నా నది ఒడ్డున స్వ-యంభూగా వెలసిన పురాతన శ్రీ భోగేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో రానున్న కార్తీక మాస పూజా కార్యక్రమాలపై కార్యవర్గ కమిటీ సభ్యుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్యవర్గ కమిటీ చైర్మన్ పి.ఆర్.కె. బాబు, దేవాలయ కార్యనిర్వహణ అధికారి (ఈఓ) అంగదాల కృష్ణయ్య అధ్యక్షత వహించారు. కార్తీక మాసం మె-ుత్తంలో భక్తులకు సులభమైన పద్ధతిలో స్వామివారి దర్శనం లభించేలా ఏర్పాట్లు చేయాలని, అర్చనలు, అలంకరణలు, పూజలు, నైవేద్యాలు, తీర్థ ప్రసాదాల వితరణ సుగమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన ఏర్పాట్లు, భజన బృందాల ఏర్పాటుపై కూడా విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా కార్తీక పౌర్ణమి మహోత్సవ రోజున జరిగే లక్షదీపాల ఆరాధన,



విజయోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన వ్యవస్థ, పూజా కార్యక్రమాలు, భద్రత, శుభ్రత వంటి అంశాలపై కమిటీ సభ్యులు సూచనలు అందించారు. కార్తీక పౌర్ణమి ఈ ఏడాది నవంబర్ 24, మంగళవారం నాడు వస్తుంది. కార్తీక మాసంలో భక్తులకు మెరుగైన దైవ దర్శనం, నిరాటంకమైన పూజా సేవలు అందించడమే లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో కార్యవర్గ కమిటీ చైర్మన్ పి.ఆర్.కె. బాబు, ఈఓ అంగదాల కృష్ణయ్యతో పాటు ప్రధాన అర్చకులు రామేశ్వరశర్మ, పురుషోత్తం చంద్రమౌళి, కమిటీ సభ్యులు పవన్ కుమార్, రామాంజనేయులు (రాము), వెంకటరమణ, సురేష్, స్వామినాథరెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, జయప్రద రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

సీనియర్ సివిల్ జడ్జి భారతి





చిత్తూరు,నవంబర్ 2 (దరువు న్యూస్):నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి అన్నారు. న్యాయ సేవా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నగర శివారులోని పీఎస్ఎన్ఎస్ వివేకానంద జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి భారతి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తులను గుడ్డిగా నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు తమ ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకొని దోపిడీకి గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.బాల్య వివాహాల నిరోధక చట్టం, ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. ప్రకృతి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు...ఉదయం 8 గంటలకు ప్రారంభం

చిత్తూరు,నవంబర్ 2 (దరువు న్యూస్): జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం ఉ దయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్, వివిధ వార్డుల కార్పొరేటర్ స్థానాలతో పాటు పలమనేరు, కుప్పం మున్సిపాలిటీల చైర్మన్, కౌన్సిలర్ స్థానాలకు, నగరి మున్సిపాలిటీలోని వివిధ వార్డులకు సంబంధించిన ఓట్లను లెక్కించనున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం తెలిపారు.చిత్తూరు నగరపాలక సంస్థ ఓట్ల లెక్కింపు పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో, పలమనేరు మున్సిపాలిటీ కౌంటింగ్ ఎస్వీసీఆర్ డిగ్రీ కళాశాలలో, నగరి మున్సిపాలిటీ కౌంటింగ్ పుత్తూ-రులోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో, కుప్పం మున్సిపాలిటీ కౌంటింగ్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్లను ఏర్పాటు చేసిన ప్రదేశాల పక్కనే కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఓట్ల లెక్కింపు వేగంగా పూర్తయ్యేలా ప్రతి టేబుల్కు ఆరుగురు సిబ్బందిని నియమించారు. చిత్తూరు



నగరపాలక సంస్థ కౌంటింగ్ కోసం పీవీకేఎన్ కళాశాలలో 46 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 87 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించారు.కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం జడ్పీ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కౌంటింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు.

చెల్లుబాటు అయ్యే, చెల్లుబాటు కాని ఓట్లను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పరిశీలించాలని, అభ్యర్థులు, వారి ఏజెంట్లను నిర్దేశిత నిబంధనల మేరకే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. మేయర్/చైర్మన్, కార్పొరేటర్/కౌన్సిలర్ ఓట్ల లెక్కింపునకు ప్రత్యేక టేబుళ్లు ఏర్పాటు చేసి, రెండు రకాల ఓట్ల లెక్కింపును సమాంతరంగా నిర్వహించాలన్నారు.

కౌంటింగ్ నిరంతరాయంగా సాగేలా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని, కౌంటింగ్ హాలుకు వెలుపల ఆహారం, తాగునీటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వార్డులు, రౌండ్ల వారీగా బ్యాలెట్ బాక్సులను క్రమబద్ధంగా వేరు చేసి లెక్కింపునకు సిద్ధం చేయాలని, కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంతరాలు లేకుండా కౌంటింగ్, ఫలితాల ప్రకటన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి పోరాడుతాం!

వైఎస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం



గుడిపాల,నవంబర్ 2 (దరువు న్యూస్):గుడిపాల మండలం వసంతపురం ఎంపీటీసీ అభ్యర్థి రజనీకాంత్, జడ్పీటీసీ అభ్యర్థి మధుసూదన్రెడ్డి సోమవారం కుప్పిగానిపల్లి, కమ్మతిమ్మాపల్లి, చలిచీమలపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ, తమను ఆదరించి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్సీపీ ఎన్నికల గుర్తుకు ఓటు వేసి తమకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, తాము ఎన్నికల్లో గెలిస్తే గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పోరాడతామని హామీ ఇచ్చారు.రానున్నది జగనన్న ప్రభుత్వమేనని పేర్కొంటూ, వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఇదిలా ఉండగా మాజీ సర్పంచ్,బలిజ సంఘం నాయకుడు మధుసూదన్ను అభ్యర్థులు కలిసి మద్దతు కోరారు.వారి విజ్ఞప్తికి స్పందించిన మధు-సూదన్ వైఎస్సార్సీపీ కండువా కప్పుకొని అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని తన మద్దతు ప్రకటించారు.

105 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు

ఆర్వో పెంచల కిషోర్ వెల్లడి



గుడిపాల,నవంబర్ 2 (దరువు న్యూస్):గుడిపాల మండలంలో రెండు రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు కల్పించిన అవకాశాన్ని వినియోగించుకుని మె-ుత్తం 105 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి పెంచల కిషోర్ సోమవారం తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తయిన అనంతరం రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో అధికారులు బ్యాలెట్ పెట్టెకు సీల్ వేసి భద్రపరిచినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం బ్యాలెట్ పెట్టెను భద్రపరిచినట్లు తెలిపారు.

అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయండి





ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే గురజాల జగన్ఎ-ోహన్

గుడిపాల,నవంబర్ 2 (దరువు న్యూస్): అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వానికి, కూటమి పార్టీల అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ఎ-ోహన్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గుడిపాల మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. 197 రామాపురం, కమ్మతిమ్మపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు. గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి పార్టీల ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.మండలంలోని కుప్పిగానిపల్లి, మరకాలకుప్పం తదితర పంచాయతీల పరిధిలోనూ స్థానిక నాయకులు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి మమతశ్రీ, వసంతపురం ఎంపిటిసి అభ్యర్థి మేనక ప్రేమ్ కుమార్ , మరకాల కుప్పం ఎంపీటీసీ అభ్యర్థి భారతి ధన సింగ్,ఈశ్వర నాయుడు, చుడా చైర్పర్సన్ కఠారి హేమలత, సీకే లావణ్య, కాజూరు బాలాజీ, మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, నాయకులు పీటర్, అనిల్, దీపశ్రీ,



స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే బీసీవై పార్టీ లక్ష్యం

గుడిపాల,నవంబర్ 2 (దరువు న్యూస్): బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన కులాల అభివృద్ధి లక్ష్యంగా భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) రూపుదిద్దుకుందని ఆ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి దొడ్డ శోభన్ యాదవ్ తెలిపారు. సోమవారం పాపసముద్రం ఎంపీటీసీ పరిధిలో బీసీవై పార్టీ అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో బీసీవై పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. రాజకీయాల్లో కొత్తదనానికి ప్రజలు నాంది పలకాలని కోరారు.పాపసముద్రం ఎంపీటీసీ అభ్యర్థులతో

టీడీపీకి షాక్.. వైఎస్సార్‌సీపీలోకి 50 టీడీపీ కుటుంబాలు



ఓబులదేవరచెరువు దరువు న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఒడిసి మండలంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. తిప్పేపల్లి పంచాయతీ పరిధిలోని జర్రికుంటపల్లితో పాటు గాజుకుంటపల్లి, బాబాసాహెబ్‌పల్లి, వేమారెడ్డిపల్లికి చెందిన మొత్తం 50 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి.పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ విధానాలు, నాయకత్వం నచ్చి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీఏ అభ్యర్థుల గెలుపునకు సహకరించండి



బత్తలపల్లి, దరువు న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బత్తలపల్లి మండల కేంద్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.జడ్పీటీసీ అభ్యర్థి జక్కంపూటి స్వరూప, ఎంపీటీసీ అభ్యర్థులు పోతక్క, మౌనికలతో కలిసి ప్రజలను కలుసుకుని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.బత్తలపల్లి మండల సమగ్ర అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కూటమి అభ్యర్థులు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి



ఓడీసీ, దరువు న్యూస్: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఓడీసీ మండలంలోని మిట్టపల్లి, ఇనగలూరు పంచాయతీలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో గాజుకుంట్లపల్లిలో పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాలు, పార్టీ కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసి పార్టీ విధానాలు, అభ్యర్థుల గురించి వివరించి మద్దతు కూడగట్టాలని కోరారు.జడ్పీటీసీ అభ్యర్థి రాజు నాయుడుతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు శ్యామల, అశ్వర్థమ్మలను గెలిపించేందుకు శ్రేణులంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని శ్రీధర్‌రెడ్డి కోరారు.

ఖరీఫ్ కరువు నష్టాలపై కేంద్ర బృందం పరిశీలన



అనంతపురం, దరువు న్యూస్: ఖరీఫ్ 2026 సీజన్‌లో వర్షాభావం కారణంగా ఏర్పడిన కరువు పరిస్థితులు, పంట నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర ఇంటర్ మినిస్టీరియల్ కరువు బృందం సోమవారం అనంతపురం జిల్లాలో పర్యటించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే నేతృత్వంలోని బృందం తొలుత కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించింది. అనంతరం జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించింది.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కరువు సహాయం కింద కేంద్రానికి సుమారు రూ.1,420 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు.సెప్టెంబర్ 1 నాటికి రాష్ట్రంలో వర్షపాతం లోటు 52 శాతంగా నమోదైందని, 388 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించినట్లు వివరించారు. సుమారు 11.2 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, 14 లక్షల మంది రైతులు నష్టపోయినట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని 32 మండలాలకు గాను 30 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినట్లు తెలిపారు.అక్టోబర్ 31 నాటికి వర్షపాతం లోటు 42 శాతంగా నమోదైందని, సుమారు 2.29 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని వివరించారు.జిల్లాలో వ్యవసాయం, ఉపాధి హామీ, పశుసంవర్ధక, తాగునీటి సరఫరా తదితర ఆరు విభాగాల కింద మొత్తం రూ.380 కోట్ల కేంద్ర సాయం కోరినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.280 కోట్లు, ఉపాధి హామీ కూలీలకు అదనపు పనిదినాల కల్పనకు రూ.61 కోట్లు, పశుగ్రాసానికి రూ.24 కోట్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.15 కోట్లు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.కరువు ప్రభావంతో వేరుశనగతో పాటు బత్తాయి, మామిడి, దానిమ్మ వంటి ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని అధికారులు కేంద్ర బృందానికి వివరించారు.ఎండిపోయిన తోటలకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల మార్పిడి నేపథ్యంలో పంటల బీమా పరిహారం విషయంలో రైతులకు న్యాయం చేయాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అధ్యయనానికి జిల్లాకు ఐర్లాండ్ ప్రముఖ చెఫ్ డారినా అలెన్





మడకశిర, దరువు న్యూస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పంటల వైవిధ్యం, పోషక విలువలు, రైతుల అనుభవాలను తెలుసుకునేందుకు ఐర్లాండ్‌కు చెందిన ప్రముఖ చెఫ్ డారినా అలెన్ శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించారు. సీటీ అండ్ ఐవో, డీపీఎం లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో మడకశిర డివిజన్‌లోని పలు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సాగు విధానాలను పరిశీలించారు. మొదట జవనడకులో ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగించే ఘన, ద్రవ జీవామృతం తయారీ విధానాలను పరిశీలించారు.అనంతరం రైతు శివమ్మ మామిడి తోటలో చేపట్టిన ఏటీఎం నమూనా, పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ విధానాన్ని, రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న వక్క తోటను సందర్శించారు.అలాగే బొజ్జన్న చేపట్టిన అర ఎకరా మునగ ఆధారిత కూరగాయల సాగు, మొరపురగుండు గ్రామంలో లలిత సాగు చేస్తున్న వివిధ రకాల కూరగాయల పంటలను పరిశీలించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయం వల్ల కుటుంబాల ఆహార భద్రత, ఆదాయం, జీవన విధానంలో వస్తున్న మార్పులను తెలుసుకున్నారు.తదుపరి రూప సాగు చేస్తున్న బీడు భూమిలోని పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ నమూనా, బుదిపల్లె గ్రామంలోని జమాలబండలో మల్బరీ తోట, మంజుల చేపట్టిన రెండు ఎకరాల ఏ-గ్రేడ్ కూరగాయల సాగును పరిశీలించారు.ఈ సందర్భంగా రైస్ ఎస్పీఎం డాక్టర్ నవీన్, ఎంటీ రమేష్ ప్రకృతి వ్యవసాయ సూత్రాలు, విత్తనాల ఎంపిక, పంటల వైవిధ్యం, నేల ఆరోగ్య పరిరక్షణ, సహజ ఇన్‌పుట్ల వినియోగం, పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ విధానం గురించి వివరించారు. ఈ పర్యటనలో రైస్ సిబ్బంది, రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మండ్లి పంచాయతీలో ఎన్డీఏ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

సైకిల్, గాజు గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన



సోమందేపల్లి దరువు న్యూస్: పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలోని మండ్లి పంచాయతీలో ఎన్డీఏ కూటమి జడ్పీటీసీ అభ్యర్థి జయంతి సిద్ధలింగప్ప, ఎంపీటీసీ అభ్యర్థి పక్కిరప్ప గారి శ్యామలమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మండ్లి, ముద్దపుకుంట, రుకలపల్లి, కొల్లకుంట గ్రామాల్లో పర్యటిస్తూ ఓటర్లను ఆత్మీయంగా పలకరించి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. జడ్పీటీసీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై, ఎంపీటీసీ అభ్యర్థికి గాజు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా టీడీపీ, జనసేన నాయకులు జడ్పీటీసీ అభ్యర్థి జయంతి సిద్ధలింగప్పకు పూలమాలలు వేసి, తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా కూటమి నాయకులు గ్రామాల్లో ప్రజలను కలిసి ఎన్నికల్లో తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, జనసేన మండల కన్వీనర్ జాబి ఉల్లా, గోరంట్ల మార్కెట్ యార్డు చైర్మన్ శైలజ వెంకటేష్, టీడీపీ సీనియర్ నాయకుడు సిద్ధలింగప్ప, జనసేన నాయకులు రంగేపల్లి నాగరాజు, మంజు, జూలుకుంట సుజాతమ్మ, సుమిత్ర రాయల్, కొల్లప్ప, గంగాధర్ రాయల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖరీఫ్ కరువు పరిస్థితుల పరిశీలనకు ములకనూరును సందర్శించిన కేంద్ర బృందం

పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ విధానంతో కరువును ఎదుర్కొనే అవకాశాలపై పరిశీలన



అనంతపురం, దరువు న్యూస్: ఖరీఫ్--2026 కరువు పరిస్థితుల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కేంద్ర కరువు బృందం కంబదూరు మండలం ములకనూరు గ్రామాన్ని సందర్శించింది.వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే నేతృత్వంలోని బృందం రైతుల పంటల పరిస్థితులను పరిశీలించి, సాగు విధానాలపై వివరాలు తెలుసుకుంది.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు జి. బాబు నాయుడు సాగు చేస్తున్న 4.50 ఎకరాల వర్షాధార మామిడి తోటను బృందం సందర్శించింది.జిల్లా సీటీ అండ్ ఐవో, డీపీఎం లక్ష్మా నాయక్ పెల్లెటైజ్డ్ ప్రీ-మాన్‌సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) విధానం గురించి వివరించారు.వర్షాలకు ముందుగానే విత్తనాలు విత్తుకోవడం, నేలలో తేమను సంరక్షించడం, మొలకెత్తే సామర్థ్యాన్ని పెంచడం వంటి ప్రయోజనాలను వివరించారు. మామిడి తోటల్లో అంతర పంటల సాగు ద్వారా నేల ఆరోగ్యం, జీవవైవిధ్యం మెరుగుపడటంతో పాటు రైతులకు అదనపు దిగుబడి, ఆదాయం లభించే అవకాశాలను వివరించారు. ఈ విధానం ద్వారా వ్యవసాయ ఖర్చులు తగ్గించుకొని కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవచ్చని తెలిపారు.కేంద్ర బృందం రైతుల అనుభవాలను అడిగి తెలుసుకొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించింది.ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు, రైస్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

మిషన్ లైఫ్‌తో పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కల్పించాలి



పుట్టపర్తి, దరువు న్యూస్: పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి, ప్రకృతి వనరుల సంరక్షణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ లైఫ్ (లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) కార్యక్రమంలో భాగంగా నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లాలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక, పట్టణ ప్రాథమిక, గ్రామ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, విద్యుత్, నీటి పొదుపు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ, చెత్త వేరు చేయడం, రీసైక్లింగ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల ప్రతిజ్ఞ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని, పరిశుభ్రమైన పర్యావరణాన్ని నిర్మించవచ్చని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. ఫైరోజా బేగంతో పాటు డాక్టర్ సునీల్, డెమో, ఎన్‌హెచ్ఎం విభాగాల సిబ్బంది, కళాధర్, సూపరింటెండెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రత





ధర్మవరం, దరువు న్యూస్: ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ధర్మవరం సబ్‌డివిజన్ డీఎస్పీ బి.వి. జగన్నాథ రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం (నవంబర్ 3) బీఎస్ఆర్ బాయ్స్ హైస్కూల్‌లో నిర్వహించనున్న కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు.కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా చర్యలను సమీక్షించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.కౌంటింగ్‌కు సంబంధించిన అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రచారం చేయాలని, ధృవీకరించని వార్తలతో ప్రజల్లో ఆందోళన కలిగించవద్దని సూచించారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ సజావుగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని కోరారు.

Edior,Printed, Published and Owned by R SIVA SRINIVASA KUMAR Published from D.no 11/792, Obuladeva Nagar, Anantapuram- 515001, Printed from RADHIKA OFFSET PRINTERS H.NO. 14/784, RAJ TOWERS BUILDING, KAMALA NAGAR, ANANTAPUR- 515001.